నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 06 అక్టోబర్ 2024 | పేజీలు 8

# మనోవేదనలో సోమిరెడ్డి

- సోమిరెడ్డికి సీబీఐ దర్యాప్తును ఎదుర్కొనే దమ్ముందా !
- మాజీ మంత్రి కాకాణి విమర్శ




నెల్లూరు, మేజర్‌న్యూస్ : తాను చెప్పిన పనులు అధికారులు చేయడం లేదని మనోవేదనలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఉన్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.. సోమిరెడ్డి చెప్పిన వారిని కేసుల్లో ఇరికించడం లేదని సోమిరెడ్డి బాధపడుతున్నారని ఆరోపించారు. ఆయన బతుకంతా -మిగతా 2లో

## మాగుంట కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారాయణ



నెల్లూరు, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ మాజీ సభ్యురాలు దివంగత మాగుంట పార్వతమ్మ కుటుంబ సభ్యులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో కలిసి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాగుంట కుటుంబసభ్యులతో పలు విషయాలుపై చర్చించారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



నెల్లూరు జడ్పీ, మేజర్‌న్యూస్ : నెల్లూరు విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు భూపతి రాజు శ్రీనివాసవర్మని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జన సైనికులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

- అనాదిగా పాలకుల నిర్లక్ష్యం

**ఆత్మకూరు ప్రాంతంలో పలుచోట్ల అవసరం ఉన్నా.. లేకున్నా.. అనుబంధ అవసరాలు తీర్చకున్నా.. ముందస్తు చూపు లేకుండా అనేక భవనాలను రూ.లక్షల వ్యయంతో పాలకులు నిర్మించారు. అయితే వాటిని సద్వినియోగం చేయడం.. నిర్మాణాలు నిలిచి ఉంటే పరిశీలించి పూర్తి చేయించడం.. నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉంటే వాటిని వినియోగంలోకి తెచ్చేలా తీసుకోవాల్సిన చర్యలు గురించి యోచించడం జరగనందున అనేక భవనాలు నిరుపయోగంగా.. శిథిలమవుతూ కనిపిస్తున్నాయి.**




# రూ.లక్షల వ్యయం భవనాలు శిథిలం !

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :
ఆత్మకూరులో గతంలో నిర్మించిన ఒక కమ్యూనిటీ హాలు మాత్రం సచివాలయంగా వినియోగిస్తున్నారు. ఇక అనేక భవనాలు నిరుపయోగంగా శిథిలమవుతుండగా, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున పలు పాఠశాలలు మూతపడగా.. ఆ భవనాలు కూడా నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గతంలో నువ్వురుపాడు మజరా పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండానే ఒక భవనం నిర్మించారు. అదెలా సాధ్యమైందో అప్పటి అధికారులకు తెలియాల్సి ఉంది. ఈ భవనం మాత్రం శిథిలమైంది. ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరంలలో పొదుపు మహిళలు స్వయం ఉపాధి కోసం చేతివృత్తిగా కొన్ని వస్తువులను తయారు చేసి విక్రయించుకునేలా మూడు భవనాలు నిర్మించగా.. శిథిలమై దర్శనమిస్తున్నాయి. నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లి గ్రామం గతంలో వరద తాకిడికి గురవుతుందని, పునరావాసం కావాలని వారంతా కోరడం.. ప్రభుత్వం దాదాపు రూ.25 లక్షల వ్యయం చేయడం.. చకాచకా జరిగి రెండు దశాబ్దాలు దాటినా పునరావాసం పూజ్యం కాగా, నిర్మించిన రెండు భవనాలు శిథిలమై కంపచెట్ల మధ్య దర్శనమిస్తున్నాయి. సాతానుపల్లికి సమీపంలో ఒకవాగు ఉండగా, వర్షాకాలం ఆ వాగు పొంగి ఈ గ్రామంలోకి నీరు ప్రవేశిస్తుండేవి. తరచూ వరద తాకిడికి గురవుతున్నందున తమకు ఎగువ ప్రాంతంలో గ్రామ సమీపాన ఇంటి స్థలాలిచ్చి పునరావాసం కల్పించాలని వారంతా కోరారు. కరటంపాడు నాయకులు గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, దావా పెంచలరావు, పఠాన్‌సాబ్జాన్‌ఖాన్‌లు ఈ విషయమై అప్పటి ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు -మిగతా 2లో

# ఆపరేషన్ బుడమేరు స్టార్ట్‌కు ఆదేశం

**అన్నీ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి నారాయణ**

- 16వ డివిజన్ చెక్కల తూము, సర్వేపల్లి కాలువ, తదితర ప్రాంతాల్లో పర్యటన
- ప్రధాన కాల్వ స్థితిగతులపై సర్వే చేపట్టాలని ఆదేశం
- కాలువలపై అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే తొలగించేందుకు సన్నద్ధం
- భవిష్యత్ ప్రయోజనాలు, గత చేదు అనుభవాల దృష్ట్యా వ్యూహాత్మక చర్యలు



నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరాభివృద్ధి, సింహపురి ప్రజల భవిష్యత్ సౌకర్యార్థం ఆపరేషన్ బుడమేరును నెల్లూరులో యుద్ధప్రాతిపదికన స్టార్ట్ చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరునారాయణ తెలియజేశారు. నెల్లూరు సిటీ 2లో

## ఆదూరుపల్లి నీటి కుంట నుండి

# అక్రమ మట్టి రవాణా



చేజర్ల, మేజర్‌న్యూస్ :
మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలంలోని పలు చెరువుల నుండి మట్టి అక్రమ రవాణా చేసిన సంగతి అందరికి తెలిసిందే. అయితే శనివారం ఉదయం నుండి మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో స్మశాన వాటిక పక్కనే ఉన్న ప్రభుత్వ నీటి కుంట నుండి అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇలా అక్రమంగా మట్టిని తరలించడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఇదే గ్రామంలో ఇంటి నిర్మాణాల కోసం మట్టి తోలుకుంటుంటే సదరు అధికార పార్టీకి చెందిన నాయకులు తోలేందుకు వీలులేదంటూ.. తమ బలాన్ని ఉపయోగించి పేదలు ఇళ్లకు మట్టిని తోలుకుంటుంటే ఆపివేయడం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. ఆ గ్రామానికి చెందిన నాయకుల -మిగతా 2లో

# కేసుల పరిష్కారంలో.. రాష్ట్రంలోనే నెల్లూరు మొదటిస్థానం




**డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్పీ కృష్ణ కాంత్**

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, ఎక్కువ కేసులలో ఇరు పక్షాలకు సత్వర, శాశ్వత పరిష్కారం పొందేలా అవగాహన కల్పించి, 1012 కేసులు పరిష్కరించి, న్యాయ శాఖపై కేసులు భారం తగ్గించి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ కేసులను రాజీ అయ్యేలా చేసి నెల్లూరు మొదటి స్థానం సాధించింది. దీంతో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ రాష్ట్ర డీజీపీ తిరుమలరావు చేతుల మీదుగా ప్రశంస మంత్రాన్ని అందుకున్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులకు సమీక్షలు, సమావేశాలతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మార్గనిర్దేశం చేయడం ద్వారా మొదటి స్థానం సాధించడంతోపాటు సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాబోయే రోజులలో మరిన్ని మంచి సేవలు ప్రజలకు అందించి, ఇంకా బాగా విధులు నిర్వహించాలని, పోలీసుల గౌరవాన్ని పెంచాలని, జిల్లాకు మంచి పేరు తీసు కురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాస రావు, డీసీఆర్‌బీ ఎస్ఐ విజయ్ కుమార్, నవా బుపేట హెడ్ కానిస్టేబుల్ నాగయ్య పాల్గొన్నారు.

## ఆపరేషన్ బుడమేరు స్టార్ట్‌కు ఆదేశం

*(మొదటి పేజీ తరువాయి)*

నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్ చెక్కలతూము, సర్వేపల్లికాలువ, తదితర ప్రాంతాల్లో ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, గ్రీన్ కార్పొరేషన్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పర్యటించారు. క్షేత్రస్థాయిలో స్వయంగా మంత్రి పారుదల కాలువలను పరిశీలించి, ఆయా పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. వారు అడిగి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజలతో పాటు టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి బొకేలు అందజేసి.. తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. నగరంలోని ప్రధాన కాలువల స్థితిగతులపై సమగ్రంగా సర్వేచేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. కాలువలను ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే తొలగించేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. భవిష్యత్ ప్రయోజనాలు, గత చేదు అనుభవాల దృష్ట్యా వ్యూహాత్మక చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు మధ్యలో నుంచి వెళుతున్న సర్వేపల్లి కెనాల్, అదికాకుండా రామిరెడ్డి కెనాల్, ఊయ్యాల కాలువ, మల్లప్పకాలువలు గతంలో ఎప్పుడు నుంచే ఉన్నాయన్నారు. 2015లో వచ్చిన వరద వల్ల అప్పట్లో సిటీ మునిగిపోయిందని తెలిపారు. భవిష్యత్‌లో అలా కాకుండా ఉండేందుకు ఓ మాస్టార్ ప్లాన్‌తో చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బుడమేరు వరదల వల్ల 7 లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, వారికి సహాయక చర్యలు చేపట్టేందుకు వరద ఉధృతి వల్ల



ప్రభుత్వం సైతం అవస్థలు పడిందని తెలిపారు. కానీ ఇలాంటి పరిస్థితులు మరెక్కడ జరగకూడదనే రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల్లో ఆపరేషన్ బుడమేరును స్టార్ట్ చేశామని మంత్రి అన్నారు. ఈ క్రమంలోనే అన్నీ శాఖల అధికారులతో రివ్యూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసలు కాలువల స్థితిగతులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. ఆ మేరకు ఆక్రమణల తొలగింపు ఖచ్చితంగా చేపట్టడం జరుగుతుందని మంత్రి ఘంతాపదంగా చెప్పారు. ఇందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రస్తుతం నగరంలోని పలు ప్రాంతాల్లో చూసుకుంటే చాలా చోట్ల కాలువలు ఆక్రమణలకు గురై మురికినీరు గానీ, వరద నీరు గానీ వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. పేదలు నిరుపేదలు ఒకవేళ ఆక్రమించుకుని ఉంటే వారికి ప్రత్యామయ్నం చూపిస్తామని, అలాకాకుండా ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన వారైన ఆక్రమంగా ఆక్రమించుకుని ఉంటే ఖచ్చితంగా ఆ ఆక్రమ కట్టడాలను తొలగిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

### ఆదూరుపల్లి నీటి కుంట నుండి
# అక్రమ మట్టి రవాణా

*(మొదటి పేజీ తరువాయి)*



అండదండలతో శనివారం అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలడం చర్చనీయాంశమైంది. పేదలు తమ ఇళ్లకు మట్టి తోలుకుంటే ఓర్చుకోలేని ఆ నాయకులు ఇవాళ నీటి కుంట నుండి మట్టిని ఎలా తోలుకుంటారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై చేజర్ల మండలానికి చెందిన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు వివరణ తెలుపుతూ.. గతంలో ఆదూరుపల్లికి చెందిన స్థానికులు వారి ఇంటి అవసరాలకు రెండు ట్రిప్పులు మట్టి తోలుకోవాలంటే కూడా అదే నాయకులు తోలెందుకు వీలు లేదంటూ అడ్డుపడి ఆపడం జరిగిందన్నారు. మరి ఇప్పుడెలా వారు ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలుతారంటూ.. అధికారులకు ఈ విషయం తెలియజేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఒక న్యాయం.. పెత్తందారికి ఒక న్యాయమా.. అంటూ అధికార పార్టీకి చెందిన నాయకులను ప్రశ్నిస్తూ వివరణ ఇచ్చారు.

## మనోవేదనలో సోమిరెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

అవినీతిమయమన్నారు. తాను కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. దొంగ కేసులు పెట్టి ఇబ్బంది పెడితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచంలో పడుకుని ఉన్నా.. లాక్కొస్తామని హెచ్చరించారు. తన పై చేస్తున్న అవినీతి ఆరోపణలలో ఒక్క దానికైనా రుజువు చేయగలవా ! సోమిరెడ్డికి దమ్ము, ధైర్యమంటే తాను అవినీతి చేసినట్టు నిరూపించాలని సవాల్ విసిరారు. సూరాయిపాలెం ఇసుక రీచ్‌లో జరుగుతున్న తవ్వకాలు మీద గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్తున్నామన్నారు. నీరు చెట్టులో జరిగిన అవినీతి మీద విచారణకి అదేశిస్తే.. అధికారులు ఉద్యోగాలు పోతాయని మానవత్వంతో వెనక్కి తగ్గానని చెప్పారు. మైనింగ్ కాంట్రాక్టర్లతో చంద్రబాబు వద్దకు సోమిరెడ్డి వెళ్తే.. అయనకి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. సోమిరెడ్డి అవినీతి మీద ఎంక్వయిరీ వేయాలని అయన చేసిన అవినీతి బయటడుతుందని చెప్పారు. ఇద్దరం కలిసి హైకోర్టుకి వెళ్లి సీబీఐ విచారణని కోరమని అడుగుదామా ! సీబీఐ విచారణ కోరే దమ్ము ఉంటే సవాల్ స్వీకరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణాలో నాకు సంబంధం ఉందని నిరూపించే ధైర్యం సోమిరెడ్డికి ఉందా ? అన్నారు.

# లక్షలు వ్యయం.. భవనాలు శిథిలం

*(మొదటి పేజీ తరువాయి)*




సాతానుపల్లి పునరావాస ప్రతిపాదిత స్థలంలో నిర్మించిన పాఠశాల భవనం

దృష్టికి తీసుకెళ్ళగా, ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి.. భూమి కొనుగోలు పథకం ద్వారా ఒక రైతుకు చెందిన భూమిని కొనుగోలు చేయించి సాతానుపల్లికి చెందిన ఎస్సీ, బీసీలు దాదాపు వంద మందికి ఇంటి నివేశన స్థల పట్టాలిచ్చారు. ఆ స్థలం వద్దకు వెళ్ళే మార్గంలో అప్పట్లో దాదాపు రూ. 2 లక్షలతో రోడ్డు నిర్మించారు. ఈ మార్గంలో కాలువ ఉండగా, దాదాపు రూ. 2 లక్షలతో కల్వర్టు నిర్మించారు. పునరావాస ప్రతిపాదిత స్థలంలో ప్రభుత్వం రూ. 3 లక్షల వ్యయంతో పాఠశాల భవనం నిర్మించారు. అప్పటి ఎంపీ ఉక్కాల రాజేశ్వరమ్మ తమ నిధులు రూ. 8 లక్షలు కేటాయించగా, ఒక కమ్యూనిటీ హాలు నిర్మించారు. అయితే ఇంతగా చేసిన ప్రభుత్వం.. వారికి ఇళ్ళు మాత్రం కేటాయించలేదు. పెద్ద సంఖ్యలో ఇళ్లు మంజూరు సాధ్యం కావడం లేదని నాయకులు కూడా చేతులెత్తేశారు. దాంతో ఐదారేళ్ళు పునరావాసం ఊసే లేకుండాపోయింది. పదేళ్ల క్రితం కొందరికి ఇందిరమ్మ పథకం ద్వారా పక్కా గృహాలు మంజూరు కాగా, ఐదారు మంది పునాదులు నిర్మించారు. కానీ అప్పట్లో ఆయా కుటుంబాల్లో వివాహాలు చేసుకొని ప్రత్యేక నివాసం కోరుతున్న వారికి రేషన్ కార్డులు లేనందున ఇళ్ళు మంజూరు కాలేదని చెబుతున్నారు. కారణాలేవైనా లక్ష్యం మాత్రం నేటికీ నెరవేరకపోగా, నిర్మించిన భవనాలు శిథిలమై దర్శనమిస్తున్నాయి. ఈ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంటి స్థలాలిచ్చేలా నిర్ణయించగా, కరటంపాడులో కూడా కొందరికి స్థలాలు ఇవ్వాలని పునరావాస ప్రతిపాదిత స్థలం ప్రాతిపాదించగా ఆ గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చి తమకు కేటాయించిన స్థలాలు తమకే ఉంచడంతో పాటు ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. అయితే సర్దుబాటు ధోరణిలో ఒక ఎకరా స్థలం మాత్రం అర్హులైన పేదలకు కేటాయించేలా అంగీకారం కుదిరిందని, ఆ మేరకు లే అవుట్ తయారు చేశారని చెబుతున్నారు. ప్రభుత్వాలు రూ.లక్షలాది నిధులు వ్యయం చేసి నిర్మించిన భవనాలు నిరుపయోగం లేకుండా సత్వరమే లక్ష్య సాధనకు కృషి చేయకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇక్కడి ప్రజలు వ్యాఖ్యానిస్తుంటారు. మహిమలూరులో ఒక డ్వాక్రా భవనం కూడా శిథిలమవుతోంది. ఎత్తిపోతల పథకాలు అనేకం మూలపడిపోయాయి. పలు చోట్ల విద్యార్థుల సంఖ్య తక్కుగా ఉన్నా అదనపు భవనాలు నిర్మించగా, ఆ పాఠశాలలు మూతపడ్డాక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల కమ్యూనిటీ హాల్స్ కూడా అదే పరిస్థితిలో ఉన్నాయి. డంపింగ్ యార్డులు కూడా శిథిలమై నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

### మహిమలూరులో నిర్లక్ష్యంతో నిధులు వృథా : స్థల దాతల వ్యథ

ఆత్మకూరు మండలం మహిమలూరులో 17 ఏళ్లుగా ఓ అర్థాంతర నిర్మాణ భవనం అధికారుల, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తోంది. శ్లాబ్ వరకు నిర్మాణం జరిగిన ఈ భవనం వృధాగా ఉండగా, భవన నిర్మాణానికి స్థలం విరాళంగా సమకూర్చిన దాతలు వ్యధ చెందుతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో అనేక భవనాలు చూస్తుంటే ప్రభుత్వ నిధులకు జవాబుదారీతనం లేదనేందుకు సాక్ష్యాలుగా ఉన్నాయి. మహిమలూరులో పొదుపు మహిళల సౌకర్యార్థం అప్పటి డీఆర్‌డీఏ అధికారులు ఒక డ్వాక్రా భవన నిర్మాణం కోసం రూ. 1.5 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ భవనం నిర్మిస్తే మహిళలు ఏదేని సమావేశాలు జరుపుకోవాలన్నా, అధికారులతో సమీక్షలు నిర్వహించాలన్నా సౌకర్యవంతంగా ఉంటుందని భావించిన ఆ గ్రామానికి చెందిన తోట వెంకటశేషయ్య, చంద్రశేఖర్, సుధాకర్ బాబులు తమ తండ్రి దివంగత తోట నాగయ్య జ్ఞాపకార్థంగా 20 అంకణాల స్థలం కేటాయించారు. భవన నిర్మాణం ప్రారంభించి శ్లాబ్‌లెవల్‌కు పొదుపు మహిళల ఆధ్వర్యంలో పూర్తయింది. అనంతరం నిధుల కొరతతో నిర్మాణం నిలిచిపోయింది. ఇక అంతే నాటి నుండి ఎంతగా అరిచి గీపెట్టినా.. ఈ భవనానికి మోక్షం లభించడం లేదు. చుట్టూరా కంపచెట్లు పెరిగిపోగా, తాత్కాలికంగా ఇరుగు పొరుగువారు తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించి వినియోగంలోకి తేవాలని పదే పదే పత్రికలు ఘోషించినా.. పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. గ్రామంలోకి అడుగుపెట్టగానే దర్శనమిచ్చే ఈ భవనం గురించి ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేనే లేవు. ఆత్మకూరు ప్రాంతంలో ఇలాంటి భవనాలు అక్కడ క్కడా దర్శనమిస్తుంటాయి. సాతానుపల్లి సమీపంలో ఒక పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మించగా, రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగానే ఉన్నాయి. పట్టణంలో ఏసీఎస్ఆర్ కాలనీ ప్రాంతంలో ఒక కమ్యునిటిహాల్ అలాగే ఉండగా సచివాలయానికి తాత్కాలికంగా వినియోగిస్తున్నారు. పాత జంగాలపల్లిలో పాఠశాల లేకుండా భవనం నిర్మించగా ఎలాంటి వినియోగం లేకుండానే శిథిలమైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాలను పరిశీలించి వినియోగంలోకి తెచ్చేందుకు కొంతవరకైనా కృషి చేయాలని, మళ్ళీ నిధులు మంజూరు చేసి శిథిల భవనాలకు మరమ్మత్తులు చేసి ప్రత్యామ్నాయంగా వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

# నెల్లూరు జిల్లాలో బీజేపీకి బలమైన నేతలు ఉన్నారు..

- బిజెపి సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున జరగాలి
- భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ, కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ సూచన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మాత్యులు భూపతి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. బిజెపిలో సభ్యత్వ కార్యక్రమం అనేది ఒక పవిత్రమైన కార్యక్రమం అని, సెప్టెంబర్ 2 తారీకు నుండి ప్రారంభమైన కార్యక్రమం దేశంలోనే 8కోట్ల సభ్యత్వం చేసుకున్నారని రాష్ట్రంలో కూడా పెరుగుతావుందని అనేకమంది యువకులు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని, సభ్యత్వం వేగవంతం చేయాలని 15 తేదీ వరకు సమయం ఉందని అన్నారు. ఎవరైతే బిజెపి సభ్యత్వంలో కార్యకర్తలుగా జాయిన్ అయి ఉన్నారో వారు రాబోయే రోజుల్లో మండల అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులుగా లేదా పార్లమెంట్ సభ్యుడిగా అసెంబ్లీ సభ్యుడిగా ప్రధానమంత్రి స్థాయి వరకు కార్యకర్త వెళ్లగలరని అది ఒక్క భారతీయ జనతా పార్టీలోనూ సాధ్యమని ఆయన తెలిపారు. ఇవాళ శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రి కాగలిగాడు అంటే అది ఒక్క భారతీయ జనతా పార్టీలోనే కాగలడని మనందరం తెలుసుకోవాలి నీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి పని చేసేటటువంటి కార్యకర్తలని మనం ప్రోత్సహించాలని పెద్ద ఎత్తున యువకుల్ని ఆహ్వానించాలని నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వం చేయాలని ఆయన కోరారు. నెల్లూరు జిల్లాలో అనేకమంది నాయకులు జాతీయస్థాయిలో ఎదిగారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సెల్స్ ఇన్‌చార్జ్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి విల్సన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, కమల, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయ్ కుమార్, యరబోలు రాజేష్, యశ్వంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ పై ప్రత్యేక తరగతులు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ర్యాగింగ్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ తరగతులను బిట్రగుంట ఎస్ఐ భోజ్యనాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్‌పై వల్ల జరిగే పరిణామాల విషయమై పలు సూచనలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ.. యువ్ టీజింగ్, ర్యాగింగ్, మిస్ బిహేవియర్ తదితర అంశాలను ఇతర విద్యార్థులపై చేసినట్లయితే ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం శిక్షా అర్హులు అవుతారని, కావున తోటి విద్యార్థిని విద్యార్థులతో మిత్ర బృందంగా ఉండాలే గాని మరో విధంగా ఉండకూడదని వారు తెలియజేశారు. అలాగే తీవ్రత మించితే నగదు ఫైన్‌తోపాటు జైలు శిక్ష కూడా అనుభవించాలని వివిధ సెక్షన్లు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్‌వి రమణారెడ్డి, హెచ్ అండ్ ఎస్‌హెచ్ఓడి డాక్టర్ కే.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి కోదండరామ స్వామి ఆలయంలో ఈనెల 3వ తేదీనుండి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మెన్, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, కార్యదర్శి పొన్నూరు హజరత్తయ్య, కోశాధికారి దేవతి సుధాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్‌బాబు, ఉత్సవకమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి రోజుకొక అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఉత్సవాలు నిర్వహిస్తూ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రతిరోజూ ఒక్కో అలంకారంతో పూజలు నిర్వహిస్తున్నారు. మూడవరోజైన శనివారం ధనలక్ష్మి అలంకారంతో అమ్మవారిని పూజించగా ఉభయ కర్తలుగా గ్రంధేసుధాకరరావు, కొల్లా మల్లికార్జున రావు, నాతాసుధాకర్‌బాబు, తాళ్ళూరు చంద్ర శేఖరరావు, శ్రీరామ్ ఈశ్వరయ్య, శ్రీరామ్ బ్రహ్మయ్య, గ్రంధే పిచ్చయ్య, సురేష్, కృష్ణకుమార్, అమరా వెంకటేశ్వర్లు, వాయుగుండ్ల శ్రీనివాసులు, మెంటా జగజీవనరావు, వాయుగుండ్ల నారాయణ, పొన్నూరు సుబ్బారావు, పేర్ల సీతారామయ్య, వెంకటశివరామ్ ప్రసాద్, వనమా వెంకటేశ్వర్లు, సోమిశెట్టి సురేష్‌బాబు, అలవల మద్దిలేటిశెట్టి, హజరత్ బాబు, మెంటాసునీల్, అలవల సుబ్రహ్మణ్యం, చందా సురేష్‌బాబు, కె.రామాంజనేయులు, టీవీ సుమన్, చందలూరు వెంకటేశ్వర్లు, సాధుకోటేశ్వరరావు, పువ్వాడి సుబ్బారావు, దారా వెంకటేశ్వర్లు, జి.వి.రత్నం, పోతులూరు మహేష్‌కుమార్‌లు వ్యవహరించారు. ఆలయకమిటీ ప్రతినిధులు, ఆర్యవైశ్యప్రముఖులు, భక్తులు పాల్గొని అమ్మవారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయితేనే మెట్ట ప్రాంత అభివృద్ధి : రామచంద్ర మూర్తి

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంత ఉదయగిరి అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టు పూర్తయి జనాలు ఉదయగిరికి వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందని ఉదయగిరి డెవలప్మెంట్ ఫారం కన్వీనర్ రామచంద్రమూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అయ్యేందుకు మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 10న మార్కాపురంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ముఖ్య అజెండా ప్రాజెక్టుకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసి, ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి, నిర్వాశితుల సమస్యలు పరిష్కారం చేయాలనే విషయాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. జరిగే రౌండ్ టేబుల్ సమావేశంకు అఖిల పక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, మహిళా సంఘాల నాయకులు, విద్యార్థుల హాజరు కావాలని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఇతర పార్టీల నాయకులు, ఉద్యమకారులు, కూడా పాల్గొంటారని మూర్తి తెలిపారు. అందరు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలనీ ఆయన కోరారు.

# వీఎస్‌యులో స్వచ్ఛత కాంపెయిన్ 4.0




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో వన్-డే అవేర్నెస్ ప్రోగ్రామ్ ఆన్ సే నో టు సింగల్ యూస్ ప్లాస్టిక్ అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు ప్రసంగిస్తూ ప్లాస్టిక్ కాలుష్యం వాతావరణానికి, మానవులకి, జంతువులకి, ముఖ్యంగా అక్వాటిక్ జీవులకు హానికరంగా మారిందని తెలియజేశారు. ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాలుష్యం ఒక మహమ్మారిలా మారిందని, వెంటనే తగు నివారణ చర్యలు తీసుకోనవలసని తెలిపారు. యూజీసీ వారు విశ్వవిద్యాలయాలలో స్వచ్ఛత కాంపెయిన్ 4.0 అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్లాస్టిక్ కాలుష్యం వల్ల జరిగే నష్టాలను వివరించి గ్రీన్ ఇనీషియేటివ్స్ దిశగా అడుగులు వేయవలసిందిగా తెలిపినారు. ఈ కార్యక్రమములో ఆచార్య. ఎస్. విజయ భాస్కర రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ విరివిగా వాడుతున్నారని తెలుపుతూ, వాటి యొక్క వాడకం తగ్గించవలసినదిగా సూచిస్తూ స్టెయిన్లెస్ స్టీల్ బాటిల్స్ వాడవలసినదిగా దిశా నిర్దేశం చేసినారు. 'ఒక అడుగు ముందుకు' అంటూ వైస్ ఛాన్సలర్ ఆచార్య. ఎస్.విజయ భాస్కర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, ఆచార్య సిహెచ్ విజయ విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య టి వీరా రెడ్డి, వీఎస్‌యు కావలి కళాశాల ప్రిన్సిపాల్, స్టెయిన్లెస్ స్టీల్ బాటిల్స్ పంచడం జరిగినది. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఈ గ్రీన్ ఇనిషియేటివ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు ధన్యవాదాలు తెలిపినారు. డాక్టర్ ఎన్‌బి సాయినాథ్, డాక్టర్ జి.సుజయ్ కుమార్ ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు.

# కేంద్ర మంత్రిని కలిసిన రూరల్ మండలం బీజేపీ అధ్యక్షుడు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని కలిసిన నెల్లూరు రూరల్ బీజేపీ మండల అధ్యక్షుడు పముజుల సురేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నెల్లూరు రూరల్ మండలంలోని గ్రామాల్లో కార్యకర్తల సమస్యలను, గ్రామ సమస్యలను వివరించారు.

# టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రకు ఆత్మీయ సన్మానం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మి సురేంద్ర యాదవ్‌కు ముత్తుకూరు మండలం అధికార పార్టీ నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ నేపథ్యంలో పంటపాలెం గ్రామపంచాయతీ అధికార పార్టీ బీసీ నాయకులు తిన్నెలపూడి సిద్ధు ఆయనకు పూలమాలలు వేసి సాలువలు కప్పి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ విషయాన్ని ఆయన శనివారం మేజర్ న్యూస్‌కు తెలియపరిచారు. ఈ సందర్భంగా ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియపరచి బీసీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో అనేక అంశాల పైన బీసీ నాయకులు తిన్నెలపూడి రాష్ట్ర కార్యదర్శితో మాట్లాడారు. బీసీలంతా పార్టీకి అండగా ఉండాలని రాష్ట్ర కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు శేఖర్, రమేష్, వెంకట రమణయ్య, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్మశానానికి మట్టిపరిస్తే.. మాఫియా అంటారా

## మాజీ మంత్రి కాకాణిపై టీడీపీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్ ఆగ్రహం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మేజర్ హిందూ స్మశాన వాటికకు రాష్ట్ర ప్రభుత్వం అనువుగా ఉన్న చోట నుంచి మట్టిని తరలించి చదును చేసి అభివృద్ధి పనులు చేస్తుంటే అధికార పార్టీ మట్టి మాఫియా చేస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శ చేయడం ఎంతవరకు సమంజసమని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ లక్ష్మి, వార్డు సభ్యులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, మణి, మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు ఏడుకొండలు, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు చేసిన మట్టి పనులను మీడియాకు చూపించారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్ల పరిపాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ స్మశానాన్ని అభివృద్ధి చేయకపోగా దుర్వాసన, కంపు మధ్య ఉంచిందని ఆయన విమర్శించారు. ఏనాడైనా ఆనాడు మంత్రి పదవిలో ఉన్న ఆయన స్మశానంను అభివృద్ధి చేశారా అంటూ పార్టీ ప్రధాన కార్యదర్శి నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేక మట్టి మాఫియా చేస్తున్నారని ఎమ్మెల్యే పై అదేవిధంగా ఆయన తనయుడు రాజగోపాల్‌రెడ్డిపై రాజకీయం చేయడం న్యాయం కాదన్నారు. నిర్వాసిత గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు, దేవాలయాల గుంటల్లో ఉంటే ఏరోజైనా వైసీపీ ప్రభుత్వం మట్టి తోలిందా అంటూ ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్మశానాలు, కమ్యూనిటీ భవనాలు, అభివృద్ధి చేస్తుంటే మట్టి మాఫియా మట్టి మాఫియా అంటూ విమర్శలు చేయడం సిగ్గుగా లేదా అంటూ ఆయన ఎద్దేవా చేశారు. కొంతమంది పేదల నివాస గృహాలు గుంటల్లో ఉంటే మట్టి తోలుకుంటున్నారని అది కూడా మట్టి మాఫియా అంటూ మాజీ మంత్రి కాకాణి ఆరోపణ చేయడం అసహ్యంగా ఉందన్నారు. మట్టి అమ్ముకుని సోమిరెడ్డి కుటుంబ బతుకుతుందని మాజీ మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటి అగమ్య, గోచరం నీచమైన బ్రతుకు తమ నాయకుడికి లేదని అదంతా ఆయనకే వర్తిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారు. కరోనా ప్యాలెస్‌లో అక్రమ సంపాదన లెక్కించుకోవడం మాజీ మంత్రికి చెందుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మీ అనుచరులు చెంచాలను స్మశానానికి పంపించి అభివృద్ధి జరిగిందా లేదా చూసుకోవాలని పార్టీ ప్రధాన కార్యదర్శిమాజీ మంత్రికి సవాల్ చేశారు. గతంలో స్మశాన ఏవిధంగా ఉందో ఎమ్మెల్యే సోమిరెడ్డి పనులు చేసిన తర్వాత స్మశానం ఎలా ఉందో చూస్తే మీకే సిగ్గు వస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి విమర్శ చేశారు. ఇప్పటికైనా ఆరోపణలు మానుకొని దయచేసి అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలని పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులపై ప్రత్యేక డ్రైవ్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలోని బాల కార్మికులపై పనిచేయుచున్న యంత్రాంగమైనటువంటి చైల్డ్ లేబర్ డిపార్ట్మెంట్,జిల్లా బాలల సంరక్షణ విభాగము, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం సంయుక్తంతో ఆపరేషన్ స్వచ్ఛత 2024 కార్యక్రమాన్ని ఏపీ-సిఐడి వారి సౌజన్యంతో దిశ పోలీస్ స్టేషన్ నందు డిస్ట్రిక్ట్ కమిషన్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ అయినటువంటి వెంకటేశ్వర జెండా ఊపి ఆపరేషన్ స్వచ్ఛత కార్యక్రమాన్ని 5 తేదీ నుంచి 11వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలోనిర్వహించాలని ప్రారంభించారు. ఈ రోజున ఆటోనగర్ వేదయపాలెం నందు వెల్డింగ్ షాపుల్లో కారు మెకానిక్ షాపుల్లో పనిచేసేటటువంటి 12 నుంచి 15 సంవత్సరాలలోపు బాలలను రిస్క్ చేసి పట్టుకోవడం జరిగింది పట్టుబడిన బాల కార్మికులను వారి తల్లిదండ్రులను పిలిపించి జిల్లా బాలల సంరక్షణ విభాగము కౌన్సిలింగ్ ఇచ్చి ఐదుగురు పిల్లల చేత పనిచేపిచ్చుకుంటున్న షాపు యాజమాన్యం పైన వేదయపాలెం పోలీస్ స్టేషన్ నందు ఎస్ఈసీ 79 జేజే యాక్ట్ 2015, 14 సిఎల్ఏ కిందఎఫ్ఐఆర్ నమోదు చేపించి బాలలను వారి తల్లిదండ్రులను చైల్డ్ వెల్ కమిటీ ముందు హాజరు పరిచి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు ఐదుగురు బాలలను ఎం. కార్తీక్, ఈ.అరవింద్, ఈ.రోషన్, షైక్ హమీద్, షైక్.కాలేషాలను బాలల సంక్షేమ సమితి నెల్లూరు వారి ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు ఐదుగురు బాలలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ ఏసీఎల్ ఓ.గౌస్ బాషా, దిశా సిఐ సిహెచ్.కృష్ణారెడ్డి, డీసీఎల్వోస్ వెంకటేశ్వర్లు హరిబాబు, రాంబాబు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐలు వై.శ్రీహరి, డి.సతీష్ ఏహెచ్‌టియు సిబ్బంది రాంబాబు, ఐసిపిఎస్ సిబ్బంది సమత, సుజాత, శైలజ, సుమ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# అదాని పాఠశాలలో ఘనంగా దసరా ఉత్సవాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ వరల్డ్ స్కూల్‌లో దసరా ఉత్సవాలు ముందుగానే మొదలైనాయి. శనివారం దసరా ముందస్తు వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ.. చెడును పారద్రోలి మంచిని ఆహ్వానించాలి అని అందరు సుఖంగా సంతోషంగా ఉండాలని, మంచి ఆలోచనలను కలిగి ఉండాలి అని అప్పుడే మంచిగా సమాజంలో రాణించబడుతామని తెలియజేశారు. విద్యార్థి దశ నుండే మంచిని అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యాలు చేశారు. విద్యార్థులు వారి ఉపన్యాసాలతో దసరా ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల రావణాసుర సంహారణాన్ని గుర్తు చేస్తూ రావణాసురుని బొమ్మని దహించి కీడుని పారద్రోలి మంచికి ఆహ్వానం పలికారు. అలాగే అమ్మవారి నవరాత్రుల గురించి తెలుపుతూ అమ్మవారి అవతరాల ద్వారా చాలా విషయాలలో ఎలా మెలగాలో నేర్చుకోవచ్చని ప్రతి విద్యార్థిలో ధైర్యంతో విజయాన్ని, సమయస్ఫూర్తితో ఆపదలో గెలుపుని ఎలా గెలవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ రాబిన్, కో ఆర్డినేటర్‌లు ఉష, సుమన్, దేవకీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు, సహోపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్ర గంట అలంకారంలో మానసా దేవి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి మానసా దేవి అమ్మవారి ఆలయంలో శనివారం మూడవ రోజు అమ్మవారిని చంద్ర గంట అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించారు. వరికుంటపాడులోని శ్రీ నాగార్పమ్మ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, అర్చ న, అభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చినటువంటి భక్తులకు ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూ జలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతోను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతకు అందరి బాధ్యతని స్థానిక ఎంజీఆర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణలో ప్రొఫెసర్లు. విద్యార్థులతో కలిసి పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. జాతీయ సేవాపథకం చేపట్టే కార్యక్రమాల్లో ప్రతిఒక్కరు బాగస్వామ్యులు కావాలన్నాడు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్ ప్రొఫెసర్లు నారాయణస్వామి, మాధవి, అశోక్, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం గజలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజ సామాగ్రిని ఉభయ దాతలు రాజా వెంకటేశ్వర్లు కుమారులు రాజా శ్రీనివాసులు రాజా బాలాజీ రాజా సుధీర్ రాజపూటి హజరత్తయ్య కుమారుడు వీర హరీన్ కూరపాటి వెంకట కృష్ణయ్య మనమడు కూరపాటి మధులు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే వైసీపీ నెల్లూరు నియోజకవర్గం ఆత్మీయ సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అపోలో హాస్పిటల్ ఎదురుగా జెట్టి శేషారెడ్డి కళ్యాణమండపం నందు ఆదివారం సాయంత్రం 4గంటలకు నెల్లూరు రూరల్ నియోజక వర్గం ఆత్మీయ సమావేశం నిర్వహించబడును ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలస్థాయి నాయకులు డివిజన్ స్థాయి నాయకులు గ్రామ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయవలసినదిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నాణ్యమైన విద్యుత్ నిరంతరం సరఫరా

- నెల్లూరు బోడిగాడితోటలో నూతన సబ్‌స్టేషన్‌ను అట్టహాసంగా ప్రారంభించిన మంత్రి
- రూ.3.60 కోట్ల వ్యయంతో నిర్మించిన సబ్‌స్టేషన్ ద్వారా 6వేల గృహాలకు నాణ్యమైన విద్యుత్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామన్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ బోడిగాడితోటలో రూ.3.60కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆ శాఖ అధికారులు, టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి నారాయణ అట్టహాసంగా ప్రారంభించారు. సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్న మంత్రికి.. అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం లాంచనంగా స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన విద్యుత్‌ను ఎల్లవేళలా ప్రజలకు అందజేస్తామన్న హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా నెల్లూరు 5వ డివిజన్ బోడిగాడితోటలో రూ.3.60 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించామన్నారు. ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు ఆరు వేల నివాసాలకు, వివిధ సముదాయాలకు నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధర్, విద్యుత్ శాఖాధికారులు పరంధామయ్య, సునీల్, విజయ్‌కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను గౌరవించాల్సిన అవసరం ఉంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పారిశుధ్య కార్మికులను సామాజికంగా సాంఘికంగా గౌరవించవలసిన అవసరం ఉందని సమరసత వేదిక అఖిల భారతీయ సంయోజక్ శ్యాం ప్రసాద్ అన్నారు. శనివారం సామాజిక సమరసత వేదిక మహిళా విభాగం భక్తవత్సల నగర్ వైఎల్ఎన్ఎన్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన పారిశుధ్య కార్మికుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు వ్యవసాయ విద్య వైద్యం పరిశ్రమ రంగాలతో పాటు శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో ముందున్నారని వారిని గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో కేవలం విద్య వైద్యంలో కొన్ని విభాగాల్లో పనిచేసే మహిళలు ప్రస్తుతం విమానాలు రైలు నడపటం కాకుండా యుద్ధరక్షణ రంగంలో తమ సత్తా చూపెడుతున్నారని ఆయన ప్రశంసించారు. పారిశుధ్య కార్మికులు అధికంగా మహిళలే ఉన్నారని వారి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతిక్షణం వారు మన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వారు అనారోగ్యానికి సైతం లోనవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారిని సముచితంగా గౌరవించేందుకు నెల్లూరు సామాజిక సమరసత వేదిక సుదీర్ఘకాలంగా కృషి చేస్తుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు జయప్రద మోడం శ్రీనివాసులు ఏఎంఓ సుధీర్, సిఎంఓ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలి

**కేంద్ర సహాయ బీజేపీ నేతలు మంత్రికి వినతి**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ కిసాన్ మోర్చ జాతీయ ఉపాధ్యక్షులు సన్నపరెడ్డి సురేష్ రెడ్డి. నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మకు కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లాలో పెన్నానది పరివాహక ప్రాంతం 80 కిలోమీటర్ల మేర ఫ్లడ్ బ్యాంకులు అత్యంత బలహీనంగా ఉన్నాయి. 2001లో వచ్చిన వరదలకు నెల్లూరు జిల్లాలో నాలుగు వేల కోట్ల రూపాయలు మేరా పంటలు ఆస్తి నష్టపోవాల్సి వచ్చింది. పెన్నా పొర్లు కట్టాలని నిర్మించాలంటే 550 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని జలవనరుల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్రంలోనిధులు లేని కారణంగా పెన్నా పొర్లు కట్టల పనులు ప్రారంభం కావడం లేదు. కండలేరు జలాశయం నుండి రాపూరు మండలంలోని అన్ని గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు తాగునీటిని అందించవలసి ఉంది. ఈ ప్రాజెక్టు వ్యయం 550 కోట్ల రూపాయలు అవసరమని తెలుగు గంగ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పై రెండు పనులకు నిధులు లేనందున తమరు కేంద్ర జలవనరుల శాఖ దృష్టికి తీసుకువెళ్లి నెల్లూరు జిల్లాలో పనులు ప్రారంభమయ్యేందుకు నిధులు విడుదలకు సహకరించవలసిందిగా మైనింగ్ శాఖసహాయ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మకు బిజెపి నేతలువిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి కూడా పాల్గొన్నారు.

## దేవాలయంలో దేవి శరన్నవరాత్రిలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రిలు కార్యక్రమ మహోత్సవంలో భాగంగా 2వరోజు శుక్రవారం అమ్మవారికి ఉదయాన్నే లలితా సహస్రనా మార్చన, ఖడ్గమాల, త్రిశతిలతో అభిషే కాలు నిర్వహించి, రాత్రికి అమ్మవారికి కుంకుమ పూజలు వందలాదిమంది మహిళా భక్తుల చే నిర్వహించి, భక్తులకు పసుపు కుంకుమ, గాజులు, పూలు, తాంభూలం పంచిపెట్టారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా తరుగు కుటుంబ సభ్యులు, కాకుమాని కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## నూతన ఎంపీడీవోను సత్కరించిన టీడీపీ నాయకులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం నూతన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎండిఓ సుబ్రహ్మణ్యంను శనివారం టిడిపి నాయకులు మర్యాదపూర్కంగా కలిసిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి ఎస్టి సేల్ అధ్యక్షుడు ఆవుల సురేష్, యువ నాయకులు అశోక్ నాయుడు, పాత బిట్రగుంట టిడిపి సీనియర్ నాయకులు కుందుర్తి తిరుపతి, మహిళా నాయకురాలు జెట్టి రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఆసక్తి కలిగిన వారు మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలి

- పొదలకూరు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈసారి మద్యం దుకాణాలకు టెండర్లో పాల్గొనేందుకు ఎక్కువ మంది దరఖాస్తు చేసేలా ప్రణాళికల చేస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రభుత్వం ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. గతంలో కంటే ఈసారి భిన్నంగా టెండర్లు ఉంటాయన్నారు. గతంలో ఒక్క వ్యక్తి ఒక్క టెండర్ వేసే అవకాశం ఉండేదని ఇప్పుడు ఎన్ని టెండర్లు అయినా వేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

**ఒక వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైనా**

## దరఖాస్తు చేసుకోవచ్చు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన మద్యం పాలసీకి ఒక వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తుకోవచ్చని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస రావు, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జగదీశ్వర్రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం వారు స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను సందర్శించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేసి అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. 11వ తేదీ ఉదయం 8 గంటలకు లాటరీ తీయడం జరుగుతుందన్నారు. షాపు వచ్చిన అతను ఎక్కడైనా దుకాణం పెట. కోవచ్చన్నారు. లైసెన్సు ఫీజు కట్టిన తరువాత బ్యాంకు గ్యారంటీ నెలరోజుల్లోపు ఇచ్చే అవకావముందన్నారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం బినామీలకు చోటులేకుండా పారదర్శకంగా జరుగుతుందని, అధికంగా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ టిలక్ష్మణ స్వామి, ఎస్ఐ పూర్ణకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి సంపద వినియోగాన్ని గణనీయంగా పెంచాలి

## కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** దైనందిత ఆహారపు అలవాట్లలో మత్స్య సంపద వినియోగాన్ని గణనీయంగా పెంచవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు విఆర్‌సి గ్రౌండ్స్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ, మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. తొలుత పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలయ్య వెంటారాగా మత్స్య నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలతో గౌరవించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివిధ మత్స్యకార ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అనేక వ్యాధులకు విరుగుడుగా ఆహారపు అలవాట్లలో చేపలు, రొయ్యలు తదితర సముద్ర ఉత్పత్తులను ఉపయోగించాలని వైద్యులు సైతం సలహాలి స్తున్నారన్నారు. ముఖ్యంగా అల్జీమర్స్, పార్కిన్ సన్స్ వంటి దీర్ఘకాల వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా చేపలు తినాలన్నారు. జ్ఞాపకశక్తి పెంపొందేందుకు ఆహారంలో చేపలు తప్పనిసరన్నారు. అందుకోసమే మత్స్య సంపద వినియోగాన్ని పెంచుటకు ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని తీసుకువచ్చి, కోట్లాది రూపాయల నిధులను కేటాయించి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో



కూడా మత్స్యకారులను చేర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా సముద్ర తీర ప్రాంతంలో తమిళనాడుకు చెందిన కడలూరు మత్స్యకారులు మరబోట్లు వినియోగించి మత్స్య సంపదను దోచుకుంటూ, స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులకు నష్టం చేకూరుస్తున్నారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన దృష్టికి తెచ్చారని, ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆకర్షించే విధంగా నూతన పాలసీ తయారీకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, శాసన మండలి మాజీ సభ్యులు వాకాటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్ రోడ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గాంధీ బొమ్మ, శివాజీ సెంటర్‌లోని స్థానిక బిజెపి నాయకులు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. సభ్యత్వ నమోదు ఏర్పాటు చేసిన వేదిక వద్ద పలువురి చేత సభ్యత నమోదు చేయించారు. అందరూ సభ్యత్వం చేసుకొని భారతీయ జనతా పార్టీకి సహాయ సహకారాలు అందించాలని, బీజేపీ సభ్యత్వం తీసుకుంటే మీరూ కూడ నరేంద్ర మోడీ యజ్ఞంలో మీరందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నాపు రెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సెల్స్ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భరత్ కుమార్ యాదవ్, ఆంజనేయ రెడ్డి, నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గడ్డం విజయకుమార్, యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్, దాసరి ప్రసాద్, పరశురాం, కరణం సుభాషిని, రంగరాజన్, అశోక్, హర్ష, మింగా కిరణ్, చంద్ర, సుధీర్, ముని సురేష్ పిడుగు లోకేష్, గంటా విజయశ్రీ, యాకసిరి పని రాజు, స్థానిక మండలాధ్యక్షుడు మారం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంపంచాయతీ కార్యదర్శిగా లెనిన్ నియామకం

### ఘనంగా స్వాగతం పలికిన అధికార పార్టీ నాయకులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మ దేవంపంచాయతీ కార్యదర్శిగా లెనిన్ నియామకం కావడం జరిగింది. ఈ మేరకు శనివారం ఆయన సచివాలయంలో పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఇంతకు ముందు పని చేసిన పంచాయతీ కార్యదర్శి వాసుదేవరావు సర్వేపల్లి పంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ నేపధ్యంలో మధ్యాహ్నం అధికార పార్టీ నాయకులు వీడ్కోలు, స్వాగతం పలకడం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికార పార్టీ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బదిలీపై వెళ్లిన వాసుదేవరావుకు వీడ్కోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. నూతనంగా పంచాయతీ కార్యదర్శిగా నియామకం అయినటువంటి లెనిన్‌కు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి సాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం అధికార పార్టీ నాయకులు తిరుమల శెట్టి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దీనయ్య, నాయకులు నాటారి నాగేంద్రబాబు, దాసరి శివప్రసాద్, మేకల శివశంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో గౌరీదేవిగా అన్నపూర్ణాదేవి అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయం (శివాలయం)లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నపూర్ణాదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అన్నపూర్ధానదేవి అమ్మవారికి గౌరీదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతి నిధులు, ప్రధానఅర్చకుల ఆధ్వర్యంలో శరన్న వరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు విరివిగా హాజరై అమ్మవారిని, స్వామి వారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులపై అవగాహన




**కొండాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొండాపురంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ తిమ్మారెడ్డి పాలెం మోడల్ స్కూల్ విద్యార్థులకు బుధవారం గురువారం, శుక్రవారం శనివారం ఒకేషనల్ ఇంటర్న్‌ల్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఖాదర్ బాషా, ఎస్‌కేఎం హఫ్తార్ తెలిపారు ఒకేషనల్ కోర్సులు పని అనుభవంలో భాగంగా పాఠశాలలోని పదో తరగతి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మెకానిక్ సర్వీస్ విభాగంగా కొండాపురం బాబు మెకానిక్ వర్క్ షాప్‌ను సందర్శించారు బైకులను విడదీసి బిగించడం ఇంజిన్ మెయింటెనెన్సు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్లు టి.కిరణ్‌కుమార్, సి.చైతన్య, ఏం.పాండురంగయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బి.ఆదిలక్ష్మి. ఉప్పుటూరు మధు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాయత్రీదేవి అలంకారంలో జ్వాలా ముఖి అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తర బలిజవీధిలో వెలసియున్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ఈనెల 3వ తేదీ నుండి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. 3వరోజైన శనివారం అమ్మవారిని గాయత్రీదేవి అలంకారంతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా ఏటూరు వెంకట పుల్లారెడ్డి -మధురవాణి, అంజన సౌమ్య, అభిరామ్ రెడ్డి లు వ్యవహరించారు. భక్తులు అధికంగా పాల్గొని శ్రీ జ్వాలాముఖి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నూతన ఆర్డీవోను సన్మానించిన టీడీపీ నాయకులు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శనివారం నూతనంగా ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన భూమిరెడ్డి పావనిని తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు. ఆత్మకూరు ఆర్డీవోగా నియమితులైన పావని శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, మండల ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగుదేశం నాయకులు నాగినేని పెంచలనాయుడు, చంద్రా మల్లికార్జుననాయుడు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు పయ్యావుల మారుతీనాయుడు తదితరులు ఆర్డీవో పావనిని శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆర్డీవో విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని వారు తెలిపారు.

# చేపల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంట

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో చేపల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం నెల్లూరు టౌన్ హాల్ లో రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ 3 ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం కింద లక్షలాది కోట్ల రూపాయలు రాష్ట్రాలకు అందించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు రాయితీలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తుందన్నారు. రాష్ట్రంలో పోర్టులు, జెట్టీలు, ఫిష్ లాండ్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తమిళనాడు చెందిన కడలూరు జాలర్లు నెల్లూరు ప్రాంతంలో ప్రవేశించడం వల్ల స్థానిక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారని ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్స్‌ను రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహించ డానికి చర్యలు తీసుకో వాలని నిర్వాహకులకు సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు చేపల వాడకం, దానివల్ల కలిగే ప్రయోజనాల మీద పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయిన మత్స్య సంపదను ఇక్కడ ప్రజలే ఎక్కువగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేపలు తినడం వల్ల ప్రజలు గుండెకు సంబంధించిన వ్యాధుల బారిన పడకుండా ఉంటారని, చర్మ సౌందర్యం, కంటిచూపు బాగా ఉంటుందన్నారు. రాష్ట్రం నుండి ఇతర దేశాలకు ఎగుమతులు చేసే చేప ఉత్పత్తులతో విరివిగా మందులు తయారు చేయడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే నెల్లూరు చేపల పులుసు కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నెల్లూరు తీర ప్రాంతంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. కడలూరు నుండి చేపల వేటకు నెల్లూరు ప్రాంతానికి కొచ్చే మత్స్యకారులను రాకుండా అందుకు తగిన విధంగా పెద్ద మర బోట్లు వినియోగించినట్లయితే నిరోధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యానికి చేప మించినది మరొకటి లేదన్నారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టుకు కంటైనర్లు తిరిగే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కృష్ణపట్నం పోర్టుకు కంటైనర్లు ఆపడం వల్ల వెయ్యి కోట్లు




ఆదాయం ప్రభుత్వానికి నష్టం జరిగిందని అలాగే పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని ఆయన అన్నారు. తమిళనాడు కడలూరు నుండి మత్స్యకారులు వేటకు ఈ ప్రాంతానికి రావడం వల్ల మత్స్యకారులు మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నెల్లూరులో ఓడరేవును ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి పార్టీ ప్రతినిధులు సురేష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మత్స్యకార సంఘాల నాయకులు పోలయ్య, మత్స్యశాఖ జేడి నాగేశ్వరరావు అసిస్టెంట్ డైరెక్టర్లు రంగనాథ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపట్ల అవగాహన అవసరం : జిల్లా న్యాయమూర్తి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చట్టాలపట్ల మహిళలకు, ఇతర అన్నివర్గాలకు అవగాహన అత్యాంతావశ్యకమని, ప్రయోజనకరమని నెల్లూరు జిల్లా న్యాయమూర్తి, లోక్‌అదాలత్ చైర్మెన్ కె.శ్రీరామశ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించగా రామశ్రీనివాసరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో న్యాయమూర్తి రామశ్రీనివాసరావు ప్రసంగిస్తూ అన్నివర్గాలకు న్యాయం జరిగేలా, హక్కులు పరిరక్షించేలా ప్రభుత్వం చట్టాలు చేస్తుందని, వాటిపట్ల అందరూ అవగాహన పెంపొందించుకొని అవసరమైన సమయాల్లో వాటిని వినియోగించుకొని న్యాయం పొందాలని పేర్కొన్నారు. మహిళల హక్కులపరిరక్షణకు, వరకట్నవేధింపులు, గృహహింస,ఇతరత్రా వేధింపులు తదితర సమయాల్లో సత్వర న్యాయం పొందేలా అనేక చట్టాలున్నాయంటూ వాటిని అవసరసమయాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, గృహహింసకు గురయ్యేవారికి చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. చిన్నపిల్లల రక్షణకోసం ఫాక్సో చట్టం ఉందన్నారు. మహిళలందరికీ, కార్మికులందరికీ, వికలాంగులు



తదితరులకు ఉచితన్యాయసహాయపథకం ఉందన్నారు. న్యాయవాది స్వరూప ప్రసంగిస్తూ మాతృవందన పథకం గురించి వివరించారు. సమీకృతశిశుసంరక్షణాపథకం, చిన్నపిల్లలకు టీకాలు వేయించడం, గృహహింస, వరకట్నవేధింపులు గురించి ఆమె వివరించారు. వరకట్నచావులు, ఎన్టీయార్‌భరోసా పెన్షన్‌పథకం, డిఆర్‌డిఏ, బేటీపడావో, బేటాబచావో గురించి ఆమె వివరించారు. తల్లీ, బిడ్డల బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని, అదే విధానం కొనసాగించాలని, సామాన్యప్రజల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమటుచేస్తున్నాయని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్వరూప కోరారు. ఈకార్యక్రమంలో స్తానిక జూనియర్ సివిల్‌జడ్జి ఎల్.జగదీష్‌కుమార్, ఆత్మకూరు సిఐ గంగాధరం, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, న్యాయవాదులు కె.వి.శేషారెడ్డి, ఎల్.వి.రమణయ్య, నందా ఓబులేశు, టి.తిరుపతమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సురేఖ, పద్మావతి, నాగేశ్వరి, నారాయణమ్మ, కస్తూరి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్రమంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎంపీ ఆహ్వానం మేరకు.. శనివారం సాయంత్రం నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి వచ్చిన కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా వారిరువులు వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాలో పారిశ్రామికంగా తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. భేటీలో మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి పార్టీ ప్రతినిధులు సురేష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్డీవోగా భూమిరెడ్డి పావని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న కె.మధులత పల్నాడు జిల్లా నరసారావుపేట ఆర్డీవోగా బదిలీకాగా ప్రభుత్వం ఆత్మకూరుకు ఆర్డీవోగా పావనిని నియమించగా ఆమె శనివారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కడపజిల్లా మైదుకూరుకు చెందిన పావని గ్రూప్1 పరిక్షల్లో అత్యంత ప్రతిభచూపి 2వర్యాంకు సాధించి డిప్యుటికలెక్టర్ ర్యాంకు సాధించారు. శిక్షనానంతరం ఆమె ప్రప్రథమంగా ఆత్మకూరు ఆర్డీవోగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన పావని విలేకరులతో మాట్లాడుతూ.. ఆత్మకూరు రెవిన్యూ డివిజన్‌లో పర్యటించి అన్నిఅంశాలను అధ్యయనం చేస్తానని, డివిజన్ పరిధిలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరిస్తానని, చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వహించి ఆత్మకూరు డివిజన్ రైతులకు, ప్రజలకు సేవలందిస్తానని, ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలు, అన్నివర్గాల ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, ప్రజల సహకారంతో సక్రమంగా విధులు నిర్వహిస్తానని పావని పేర్కొన్నారు.

## ధైర్యలక్ష్మి దర్శనం, మూలవర్లకు అభిషేకం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు దసరా దేవీ నవరాత్రుల సందర్భంగా శనివారం శ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారు భక్తులకు ధైర్యలక్ష్మి అలంకారంలో దర్శనం ఇచ్చారు. అనంతరం శనివారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సంధర్భంగా మూల వర్లకు అబిషేకం, తిరుప్పావడ సేవ కార్యక్రమాలు వేద పండితుల మంత్ర వచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి పర్యవేక్షించగా, ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చకులు కృష్ణమా చార్యులు, రాఘవా చార్యులు, మురళీధరా చార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా అమ్మ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలుల్లో భాగంగా శనివారం అమ్మవార్లు అన్నపూర్ణగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పార్వతీపరమేశ్వరాలయం, శ్రీసంతాన లక్ష్మిదేవి ఆలయాల్లో అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనవి వచ్చారు. ఆర్చకులు అనిలోశర్మ, ప్రసాద్ శర్మలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అలాగే దుర్గంపల్లి, గండిపాళెం, అడవిపేరంటాలమ్మ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మనోవేదనలో సోమిరెడ్డి

## సోమిరెడ్డికి సీబీఐ దర్యాప్తును ఎదుర్కొనే దమ్ముందా

▶ మాజీ మంత్రి కాకాణి విమర్శ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తాను చెప్పిన పనులు అధికారులు చెయ్యడం లేదని మనోవేదనలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఉన్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.. సోమిరెడ్డి చెప్పిన వారిని కేసుల్లో ఇరికించడం లేదని సోమిరెడ్డి బాధపడుతున్నారని ఆరోపించారు. ఆయన బతుకు అంతా అవినీతిమయం అన్నారు. తాను కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. దొంగ కేసులు పెట్టి ఇబ్బంది పడితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచంలో పడుకుని ఉన్నా లాక్కొస్తామని హెచ్చరించారు. తన పై చేస్తున్న అవినీతి ఆరోపణలలో ఒక్క దానినైనా రుజువు చెయ్యగలవాని సోమిరెడ్డికి సవాల్ విసిరారు. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే తాను అవినీతి చేసినట్టు నిరూపించాలని సవాల్ విసిరేరు. సూరాయి పాలెం ఇసుక రీచ్‌లో జరుగుతున్న తవ్వకాలు మీద గ్రీన్ ట్రిబ్యునల్‌కి వెళ్తున్నామన్నారు. నీరు చెట్టులో జరిగిన అవినీతి మీద విచారణకి అదేశిస్తే.. అధికారులు ఉద్యోగాలు పోతాయని మానవత్వంతో వెనక్కి తగ్గానని చెప్పారు. మైనింగ్ కాంట్రాక్టర్లతో చంద్రబాబు వద్దకు సోమిరెడ్డి వెళ్తే అయనకి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని అన్నారు. సోమిరెడ్డి అవినీతి మీద ఎంక్వయిరీ వెయ్యాలని అయన చేసిన అవినీతి బయటడుతుందని చెప్పారు. ఇద్దరం కలిసి హైకోర్టుకి వెళ్లి సీబీఐ విచారణని కోరమని అడుగుదామా, సీబీఐ విచారణ కోరే దమ్ము సోమిరెడ్డికి ఉంటే సవాల్‌కు స్వీకరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణాలో నాకు సంబంధం ఉందని నిరూపించే దైర్యం సోమిరెడ్డికి ఉందా అన్నారు.

సూర్య www.suryaa.com



రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## పంచాయతీలో అభివృద్ధి పనులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి షేక్ కరీముల్లా శనివారం తెలిపారు. బోడబండ ఎస్సీ కాలనీ వాసుల తాగునీటి కష్టాలు తీర్చేందుకు మినీ వాటర్ ట్యాంకు నిర్మిం చామన్నారు. కాలనీలో ఏపుగా పెరిగిన కంప చెట్లను ఎక్స్కవేటర్ తొలగించడం జరిగిందన్నారు. కుర్రపల్లి గ్రామంలో దెబ్బతిన్న పైపులైన్కు మరమ్మత్తులు చేపట్టామన్నారు. ఏలాంటి సమస్యలున్నా పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు.

# జరుగుతుందంతా నా కనుసన్నల్లోనే..

- ఇక్కడెవ్వరూ షాడో మంత్రులు, ఎమ్మెల్యేలు లేరు
- తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన 2.39 లక్షల మంది ప్రజల బాధ్యత నాపై ఉంది
- నిత్యం ఇటు అధికారులకు, ఇటు డివిజన్ నేతలతో అందుబాటులో ఉన్నా
- నెల్లూరును అన్నీ విధాలా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- అటు రూరల్‌లో స్వర్ణాలచెరువు, ఇటు సిటీలో పినాకిని పార్కులు ఇక టూరిజం ప్లేస్‌లుగా అభివృద్ధి
- భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా నెల్లూరులో ఆపరేషన్ బుడమేరు స్టార్ట్
- పారుదల కాలువలను ఆక్రమించుకున్న వారు మీకై మీరు వదిలి వెళ్లిపోండి
- పెన్నాబ్యారేజీని 85 శాతం తాము పూర్తి చేస్తే.. వాళ్లు రంగులేసి మెహర్బానీ చేశారు
- ప్రజలు కాస్త టైమ్ ఇస్తే అభివృద్ధి అంటే ఏమీటో చేసి చూపిస్తాం
- 50వ డివిజన్ పినాకిని పార్కు, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఇక్కడెవరు షాడో ఎమ్మెల్యేలు, మంత్రులు లేరని, అంతా నా కనుసన్నల్లోనే జరుగుతుందని, అసలు నారాయణ అంటే ఏమిటో ప్రజలకు నిజానిజాలు తెలుసని, తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రెండు లక్షల 39 వేల మంది ప్రజల బాధ్యత నాపై ఉందని, దానికి అనుగుణంగా అంకితభావంతో పని చేసేందుకు తానెప్పుడు సిద్ధంగానే ఉన్నానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ పినాకిని పార్క్, తదితర ప్రాంతాల్లో అన్నీ శాఖల అధికారులతో కలిసి మంత్రి నారాయణ పర్యటించారు. పార్కు స్థితిగతులు, అభివృద్ధి చేయాల్సిన అంశాలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. త్వరలో అటు రూరల్‌లోని స్వర్ణాల చెరువు, ఇటు పినాకిని పార్కును టూరిజం ప్లేస్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మకంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణకు అక్కడి ప్రజలు, టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఇప్పుడు కొంతమంది నాయకులు అడుగుతున్నారు నారాయణ మంత్రి అయ్యారు కదా ఎక్కడ అని.. అయితే నారాయణ ఎక్కడ ఏమేమీ చేస్తున్నారో ప్రజలకు తెలుసని తనదైన శైలీలో మంత్రి చురకలంటించారు. నేను ఎక్కడికి పోలేదని, నెలకు రెండు మూడు సార్లు నెల్లూరుకు వస్తున్నానని, వస్తే మూడు పైదాక ఉండి ప్రజలకు ఏమేమీ అవసరమో అవన్నీ చేస్తున్నానని చెప్పారు. వచ్చిన తర్వాత ఇంటికే పరిమితం కాకుండా ప్రజల మధ్యనే ఉంటున్నానన్నారు. నిత్యం అటు అధికారులు, ఇటు డివిజన్ల నాయకులతో సమీక్షలు నిర్వహించడంతోపాటు ప్రజలతో మమేకవుతున్నట్లు తెలియజేశారు. వరదల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రజలను ఆదుకునేందుకు విజయవాడలో 21 రోజులు ఉండాల్సి వచ్చిందని తెలిపారు. ఇటీవల ఎవరో అవగాహన లేనివారు ఓ వీడియో విడుదల చేశారు. వారికి చెబుతున్నా ఇక్కడ ఎవరు డమ్మీ ఎమ్మెల్యేలు, డమ్మీ మంత్రులు లేరని, ప్రజల మధ్యన, ప్రజల కోసం పని చేసే ఎమ్మెల్యేలు, మంత్రులు మాత్రమే ఉన్నారని సుతిమెత్తగా మంత్రి నారాయణ హెచ్చరించారు. ఇక్కడంతా షాడో ఎమ్మెల్యే, షాడో మంత్రులు లేరని, అంతా నా కనుసన్నల్లోనే జరుగుతుందని బల్లగుద్దినట్లు చెప్పారు. ప్రజలకు నిజాలేమీటో తెలుసని, తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రెండు లక్షల 39 వేల మంది ప్రజల బాధ్యత నాపై ఉందని, దానికి అనుగుణంగా పని చేసేందుకు తానెప్పుడు సిద్ధంగానే ఉన్నానని స్పష్టం చేశారు.

### ప్రణాళికాబద్ధంగా ఆపరేషన్ బుడమేరు

నెల్లూరులో కుటుంబసమేతంగా వెళ్లి ఆహ్లాదంగా పొందేందుకు స్థలాలు లేకుండాపోయాయన్నారు. 2014 నుంచి 2019 వరకు పార్కులను అభివృద్ధి చేశామని, నెక్లెస్‌రోడ్డును సైతం కొంతమేర డెవలప్‌మెంట్ చేశామని, అయితే గత వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణ మరచిపోవడంతో నేడు అధ్వానస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో రావడంతో నెల్లూరు ప్రజల నగరాభివృద్ధి, ప్రజల ఆహ్లాదం కోసం ఎన్ని పార్కులైతే ఉన్నాయో వాటన్నిటీ అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు. 204 పార్కులు ఉన్నాయని వాటన్నింటిని డెవలప్‌మెంట్ చేస్తామన్నారు. రూరల్ ప్రాంతంలో ఉన్న స్వర్ణాల చెరువును టూరిజం ప్లేస్‌గా చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. సిటీ పరిధిలో అయితే పినాకిని పార్కును తాను, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



పరిశీలించామని, ఈ ప్రాంతంలో కూడా టూరిజం పార్కుగా చేయడంతో పాటు బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్నీ చేసేందుకు కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, గత చేసిన తప్పిదాల వల్ల ఖజానా ఖాళీ కావడంతో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయిప్పటికీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు డెవలప్‌మెంట్‌ను కోరుకుంటారని, తద్వారా యువతకు భవిష్యత్ ఉంటుందని చెప్పారు. పినాకిని పార్కును మరో ఆరు నెలల్లో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ఆయా శాఖల అధికారులను ఆదేశించామన్నారు. దీంతో చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. పెన్నాబ్యారేజిని సైతంలో తాను పరుగులు పెట్టించి 85 శాతం మేర పూర్తి చేయిస్తే.. మొన్న వాళ్లేదో వచ్చి రంగులు వేసి అంతా వారే పూర్తి చేసినట్లు మెహర్బానీ చేశారని ఎద్దేవా చేశారు. స్వర్ణాల చెరువు వద్ద ట్యాంక్ బండ్, పార్కు అభివృద్ధి చేస్తామన్నారు. పారుదల కాలువలను ఆక్రమించున్న వారు మీకై మీరే ఖాళీ చేసి వెళ్లిపోవాలని మంత్రి హెచ్చరించారు. పేదలు నిరుపేదలకు మాత్రమే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత చేదు అనుభవాలు, భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా నెల్లూరులో ఇక ఆపరేషన్ బుడమేరు స్టార్ట్ చేస్తున్నామని, ఇందుకు సహకరించాలని కోరారు. కార్పొరేషన్‌ను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, స్వచ్ఛమైన తాగునీటి పథకం, తదితర పనులతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులన్నీ త్వరిగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓ పద్ధతి పాడు లేకుండా వాళ్ల మాదిగా తాము చేయమని, అధికారులు పూర్తిగా నివేదికలు ఇచ్చిన తర్వాతమనే ఓ క్రమపద్ధతిలో తొలగింపు చర్యలు చేపడుతామన్నారు. ఇందుకు ప్రజలు కొంత సమయం ఇచ్చి సహకరించాలని మంత్రి కోరారు.